# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 16 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.09 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4





WE BUY
GOLD
WE RELEASE
GOLD
SPOT CASH FOR GOLD

మేము మీ బంగారాన్ని
విడుదల చేస్తాము మరియు కొంటాము
తక్షణ నగదు ఇస్తాము





CALL:-9000005078,9133935333

Dr. Prakash Jadav
Managing Director

Cell : 90000 05078
Off : 76720 05078

SRI VINAYAKA
SOLAR SYSTEMS

Future Depends on what 'U' do today

Web : solarvinayaka.com



1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.

SRI
VINAYAKA
SOLAR SYSTEMS

Future Depends on what 'U' do today

adani Solar
TATA POWER SOLAR
WAAREE
PREMIER ENERGIES
ANCHOR by Panasonic
swelect
SAATVIK GREEN ENERGY
vikram solar
onix



ఇంతవరకు మీరు విద్యుత్‌ని వాడుకొని బిల్లు కట్టినారు కానీ
ఇప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మీరు కావల్సినంత వాడుకోవడం ద్వారా
మీ బిల్ '0' అవుతుంది
మిగిలిన విద్యుత్ యూనిట్స్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా
అదనపు ఆదాయం పొందవచ్చు.

1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.
Web : solarvinayaka.com

78,000 సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 78,000 రూ॥ సబ్సిడీ

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 30 సం॥ల ఉచిత విద్యుత్ 30

90% సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 90% బ్యాంక్ లోన్ సందుపాయం

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 5 సం॥ల సులభ వాయిదా పద్ధతి 5

మా సర్వీసెస్ :

ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్ / ఆఫ్ గ్రిడ్ / హైబ్రిడ్
వ్యాపార సముదాయాలు / పరిశ్రమలు
సోలార్ వాటర్ హీటర్స్, సోలార్ వాటర్ పంప్స్
సోలార్ కంచె (ఫెన్సింగ్) నిర్మాణం.

**సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ అంటేఏమిటి?**

సౌరశక్తి సూర్యుని నుండి స్వీకరించే విధానము పునరుత్పాదక శక్తి అంటారు. ఈ సూర్య శక్తిని ఉపయోగించు కోవడానికి మనం పైకప్పులపై లేదా ఏదైనా సాధ్యమయ్యే ప్రదేశాలలో సౌర ఫలకాలను వ్యవస్థాపించాలి.

**సోలార్ రూఫ్‌టాప్ ఎలా ఉపయోగపడుతుంది?**

సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మనం సూర్యుడి నుండి DC కరెంట్‌ను అందుకుంటాము. DC ని AC కరెంట్‌గా మార్చగలిగితే (ఇన్వర్టర్ ద్వారా చేయవచ్చు) మనం ఈ కరెంట్‌ని మన రోజు వారీ విద్యుత్ సంబంధిత కార్యకలాపాలైన లైట్స్, ఫ్యాన్స్, గ్రైండర్, AC, రిఫ్రిజిరేటర్, వాటర్ హీటర్ మొదలైన వాటికోసం ఉపయోగించువచ్చు.

**సబ్సిడీకి ఎవరు అర్హులు?**

డొమెస్టిక్ యూజర్లు లేదా వ్యక్తిగత ఇంటి యజమానులందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన సబ్సిడీకి అర్హులు!

**సౌరశక్తి డబ్బు ఆదా చేసేపథకమా?**

అవును, ఇది ఖచ్చితంగా డబ్బు ఆదా చేసే పథకం! మీరు మీ మొదటి 5 సంవత్సరాల కరెంట్ బిల్లు పెట్టుబడి పెట్టగలిగితే, మీరు తదుపరి 25 సంవత్సరాల కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చు. మరియు సోలార్ ఇన్‌స్టాలేషన్ మొదటి నెల నుండి మీరు "0" కరెంట్ బిల్లు పొందుతారు.

**నాకు ఎంత సబ్సిడీ లభిస్తుంది?**

1 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 30,000
2 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 60,000
3 KW - 10 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 78,000
పైన పేర్కొన్న స్లాబ్‌లు కేంద్ర ప్రభుత్వం మీ ఖాతా లోకి ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన! దానా అందింపచేస్తాయి.







నివాస్
న్యూస్

Contact : 90000 05078
9133935333

SVS SOLARS

One smart decision for
0 electricity bill

Sri vinayaka solars




నివాస్ న్యూస్


9000005078,7672005078 solarvinayaka.com@gmail.com

SVS SOLARS

Sri vinayaka Solar

ఈ రోజే
సోలార్ కి మారండి
మరియు అంతులేని
ఆనందాన్ని పొందండి!
సస్టైనబుల్ పవర్ తో





PM SURYA GHAR
MUFT BIJLI
YOJANA
Rs. 78,000 /-
Subsidy

సోలార్ కన్సల్టేషన్ కోసం
ఈరోజే సంప్రదించండి!

నివాస్ న్యూస్

9000005078,7672005078 solarvinayaka.com@gmail.com

# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 16 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.09 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ....

## పంచాయతీ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తా..



నివాస్ న్యూస్ చుంచుపల్లి


చుంచుపల్లిమండల రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ.... కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సుపరిచితురాలినని.. పార్టీ ఆదేశాల మేరకు విధేయతకు కట్టుబడి ప్రజలకు సేవా చేస్తానని...గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నానని..ఓటర్లు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాలను కలుపుకొని రుద్రం పూర్ ను మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దానని.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని కేస్లీ అన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణము, నిరుద్యోగ యువతి యువకుల కోసం లైబ్రరీ భవనం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి అనిత....

## ఆశీర్వదించండి..అభివృద్ధి మరో కోణంలో చూపిస్తా..
## స్థానికంగా ఉండి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తా..







భారతీయ గైర్ న్యాయిక

एक सौ रुपये Rs. 100

ONE HUNDRED RUPEES

INDIA NON JUDICIAL

తెలంగాణ TELANGANA

2. మన గ్రామములో యువకులకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తాను.

3. మన గ్రామములో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసి గోపురం కట్టిస్తాను.

4. రవి రాథోడ్ భీమ పథకం ద్వారా గ్రామ పంచాయితీలో ఉన్నవారందరికి ప్రమాదవశాత్తు ఎవరైనా అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10,000/- ఆర్థిక సహాయం అందిస్తాను.

Page 1 of 2



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండల లక్ష్మీదేవి పల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి అనిత కాంగ్రెస్ పార్టీ తరఫున పార్టీ ఆదేశాల మేరకు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సుపరిచితురాలినని.. పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నాననీ.. గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నానని..ఓటర్లు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాలను కలుపుకొని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దానని..ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని తాటి అనిత అన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణము,నిరుద్యోగ యువతి యువకుల కోసం లైబ్రరీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' ప్రారంభ ప్లీనరీ సమావేశం ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు






హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8

అత్యంత ప్రాధాన్యత గల ఈ సమావేశంలో పలువురు జాతీయ, అంతర్జాతీయ నాయకులు పాల్గొన్నారు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ , నొబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి , ఆర్థిక శాస్త్ర నొబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ , టీవీఎస్ చైర్మన్ ఆర్. దినేష్ , అపోలో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ శోభన కామినేని అన్నపూర్ణ స్టూడియోస్ వస్ చైర్మన్ హీరో నాగార్జున , అదానీ పోర్ట్స్ డైరెక్టర్ కరణ్ అదానీ , వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ , ట్రంప్ మీడియా డైరెక్టర్ ఎరిక్ స్విడ్లర్ మరియు తదితరులు పాల్గొన్నారు.







# ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం






స్థానిక ముస్తఫా నగర్ లోటస్ బ్రాంచ్ నందు ఐ.ఎన్ .టి .ఎస్. ఓ .ఫలితాలు తెలియజేయుటకు సంతోషిస్తున్నాం. ఏ .టి. ఎస్.ఓ .16 మంది విద్యార్థులు, ఈ టి ఎస్ ఓ 32 మంది విద్యార్థులు, జి.టి. ఎస్. ఓ. 16 మంది విద్యార్థులు, ఎం టి ఎస్ ఓ 53 మంది విద్యార్థులు, ఎస్టీ.ఎస్ .ఓ లో 26 మంది విద్యార్థులు, మొత్తం విద్యార్థులు మా పాఠశాల నుండి 143 మంది సెకండ్ లెవెల్ కి క్వాలిఫై అయ్యారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం. ఈ ఫలితాల సాధనలో కృషి చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ గారు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు ప్రశంసించారు. కోఆర్డినేటర్ కృష్ణారావు గారు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు



నివాస్ న్యూస్ కొత్తగూడెం

స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత, దారావత్ మంజు, దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, జేబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, గౌస్ మొయినుద్దీన్, మరియు తదితరులు పాల్గొన్నారు

# మధ్యంతర పరీక్ష ఫలితాలు భేష్

## కాంప్లెక్స్ అధికారి శ్రీ గణేష్ సింగ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం. లో ప్రాథమిక పాఠశాల ముడుమాలను కాంప్లెక్స్ అధికారి గణేష్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ తో కలిసి 3వ తరగతి తెలుగు, 2వ తరగతి ఆంగ్లము, 5వ తరగతి గణితం పాఠ్య బోధనను పరిశీలించారు. మధ్యంతర పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థులను వారి యొక్క సామర్థ్యాలను మూల్యాంకన%శీ% చేసి సంతృప్తివ్యక్తం చేశారు, ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ స్పోర్ట్స్ డైరీ స్టాళ్లను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్. ఫ్యూచర్ సిటీ. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047 స్పోర్ట్స్, డైరీ స్థాళ్ళను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సుమ్మిట్- 2047 లో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధక, యువజన సర్వీసుల, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. సుమ్మిట్ లో భాగంగా స్పోర్ట్స్ స్టాల్, డైరీ స్టాల్ ను మంత్రి శ్రీహరి ప్రారంభించారు . స్పోర్ట్స్ స్టాల్ లో గోల్ఫ్, వాలీబాల్ ను కాసేపు సరదాగా ఆడారు. సుమ్మిట్ లో వివిధ శాఖ లు ఏర్పాటు చేసిన స్థాళ్ళను మొత్తం కలియదిరిగి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీహరితోపాటు సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబరితి, ఫిషరీస్ ఎండీ నిఖిల తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (114) ఫిర్యాదులు....







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 08, ప్రతినిధి సంతోష్ కుమార్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (114) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 డిసెంబర్ 8 మరియు 9 తేదీలలో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు....



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిలా డిసెంబర్ 08, ప్రతినిధి సంతోష్ కుమార్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 అనేది ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు యువత సాధికారతను ప్రదర్శించే ఒక ప్రముఖ అంతర్జాతీయ వేదిక. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 డిసెంబర్ 8 మరియు 9 తేదీలలో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇది ప్రపంచ నాయకులు, పరిశ్రమ నిపుణులను నేపథ్య సెషన్‌లు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, వివిధ విభాగాల నుండి స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఒకచోట చేర్చి, జ్ఞానం మరియు పురోగతి కేంద్రంగా తెలంగాణ ఉంటుందని వివరించారు. తదుపరి ప్లీనరీ సమావేశాలు 2025 డిసెంబర్ 10 నుండి 13 వరకు ఉదయం గం .10:30 నిమిషాల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్నాయని, ఇవి తెలంగాణ యువత ఆకాంక్షలను, వ్యవస్థాపకతను పెంపొందించడానికి, రాష్ట్ర విజన్ 2047ను ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ విజన్ 2047కు మద్దతుగా విద్యార్థులు, ప్రజలు, కార్పొరేట్ సంస్థలు మరియు ప్రముఖుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి విభాగాలు, ఏజెన్సీల మధ్య ప్రభావవంతమైన సమన్వయం అవసరమన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, 2025 లో భాగంగా ప్లీనరీ సమావేశాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి ఈ నెల 10న ఘట్కేసర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీ నుండి 966 మంది, ఈ నెల 13న ఘట్కేసర్ వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటి (అగ్రికల్చకర్ బిఎస్సీ) నుండి 200 మంది, దూలపల్లిలోని మల్లారెడ్డి యూనివర్సిటి నుండి 200 మంది విద్యార్థులు హాజరు కానున్నారని కలెక్టర్ తెలిపారు....

# పాల్వంచ లో ఘంటసాల, బాలసుబ్రమణ్యం ల జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ కేటీపీఎస్ కాలనీలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపము నందు ఘంటసాల మరియు బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలను పాల్వంచ ఖాసిం మెగా ఈవెంట్స్,శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి మరియు పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాన గంధర్వులు ఘంటసాల,ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆలపించిన సూపర్ హిట్ పాటలను స్థానిక కళాకారులు గాన లహరిలో అద్భుతంగా ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అమర గాయకులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటాలకు గౌరవ అతిధులు,కళాకారులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఘంటసాల పాడిన పాటలు ప్రజల్లో చిరస్థాయిగా ఉండిపోతాయని,ఆయన 100కు చిత్రాలకు పైగా సంగీత దర్శకత్వం కూడా వహించారని,అద్భుతమైన భగవద్గీతను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెచ్చిన మహనీయులని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ వారిని ఈ సందర్భంగా అభినందించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన రాజు గౌడ్ మాట్లాడుతూ,ప్రతి ఇంటిలో ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే అంతవరకు ప్రతి ఒక్క వ్యక్తి ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలతోనే జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ మాట్లాడుతూ, దాదాపు16 భాషలలో 40 వేల పైచిలుకు పాటలు పాడి గిన్నిస్ బుక్ రికార్డు ఎక్కిన ఎస్పీ బాలసుబ్రమణ్యం ఘనత అనిర్వచనీయమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా గానలహరిలో పాల్గొని, అద్భుతమైన పాటలను పాడిన గాయని గాయకులను గౌరవ అతిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మరియు గాయకులు ఖాసిం,భాష సైదులు,వెంకటేశ్వరరావు, కొండలరావు,సింధు తపస్వి,మౌలా,మీరా రాంబాబు విజయ్,ప్రసన్న, రమ,జ్యోతి, దేవమణి, సబిత,శ్రీనివాస్,శ్రీపాద సత్యనారాయణ,గోవర్ధన్, మస్తాన్,గాంధీ, మోహన్,రాంబాబు, వసంత్,యువ గాయకుడు రసూల్,ప్రసాద్,సిద్ధా మోలా తదితరులు పాల్గొన్నారు.



# యువత శక్తి రాజకీయ రంగంలోకి నాగారం నుంచే నూతన రాజకీయ అధ్యాయం?

## కార్పొరేటర్‌గా బరిలోకి దిగేందుకు సిద్ధమంటున్న కౌకుట్ల జీవన్ రెడ్డి



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం సర్కిల్ డిసెంబర్ 8 ప్రతినిధి: సంతోష్ కుమార్ నాగారం ప్రాంత రాజకీయ వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. నాగారం వాస్తవ్యుడైన యువకుడు కౌకుట్ల జీవన్ రెడ్డి రాజకీయ రంగంలో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికంగా చర్చ జోరుగా నడుస్తోంది. రాబోయే కార్పొరేట్ ఎన్నికల్లో అవకాశం దొరికితే ఖచ్చితంగా కార్పొరేటర్‌గా పోటీ చేస్తాను అంటూ ఆయన బహిరంగంగా సంకేతాలు ఇస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంచి విద్య, మంచి ఆలోచనలు – యువ నాయకుడిగా గుర్తింపు: జీవన్ రెడ్డికి ఉన్నది కేవలం రాజకీయ ఆకాంక్ష మాత్రమే కాదు. మంచి చదువు స్పష్టమైన ఆలోచనా ధోరణి ఎలాంటి కుళ్ళు కుతంత్రాలు తెలియని స్వచ్ఛమైన మనస్తత్వం అన్నీ కలిసిన ఓ యంగ్ డైనమిక్ పర్సనాలిటీగా ఆయనకు ఇప్పటికే ప్రజల మధ్య మంచి గుర్తింపు ఉంది.

స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన:

నాగారం ప్రాంతంలో ఉన్న మౌలిక సదుపాయాల కొరత, రోడ్ల సమస్యలు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, యువతకు ఉపాధి వంటి అనేక అంశాలపై జీవన్ రెడ్డి గట్టి అవగాహన కలిగి ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. సమస్యలపై మాటలు మాత్రమే కాదు, వాటికి పరిష్కార మార్గాలపై కూడా స్పష్టమైన దృక్పథం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల్లో ఆశలు %–% "ఇలాంటి యువతకే అవకాశం ఇవ్వాలి"

జీవన్ రెడ్డి రాజకీయ ప్రవేశం గురించి ప్రాంత ప్రజల్లో సానుకూల స్పందన వినిపిస్తోంది.

"ఇలాంటి యువత నాయకత్వంలోకి రావాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి కనిపిస్తుంది" అని స్థానికులు అంటున్నారు.

ఇప్పటికే సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన జీవన్ రెడ్డికి మంచి పేరు ప్రతిష్టలు ఉండటంతో, రాజకీయాల్లోకి వచ్చినట్లయితే బలమైన భవిష్యత్తు ఖాయం అంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యువతకు ప్రోత్సాహం %–% అభివృద్ధికి బాటలు:

యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా

అవినీతికి అడ్డుకట్ట

వేగవంతమైన అభివృద్ధి

నూతన ఆలోచనల అమలు

వంటి మార్పులు సాధ్యమవుతాయని ప్రజలు భావిస్తున్నారు. "ఇలాంటి యువకులను ప్రజలు ప్రోత్సహిస్తే స్థానికంగా అద్భుతాలు సృష్టించవచ్చు" అని నగరం మేధావర్గం అభిప్రాయపడుతోంది.

కార్పొరేట్ ఎన్నికల్లో నాగారం నుంచి కొత్త ముఖమా?

రాబోయే రోజులలో కార్పొరేటర్ అభ్యర్థిగా జీవన్ రెడ్డి బరిలోకి దిగితే, అది నాగారం రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం గా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కొల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట మండలంలోని, కొల్లంపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, విద్యార్థినుల భద్రతపై షి టీమ్ పోలీసులు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళా వేధింపులు, రహదారి భద్రతపై అవగాహన, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ క్రైమ్ల నుండి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112, 1098, షీ టీమ్ నంబర్ 8712670398 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా వేధిస్తే బాలికలు తమ సమస్యలను ధైర్యంగా వెల్లడించి పోలీసుల సహాయం పొందడంపై సూచనలు అందించారు.

విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాక, పాఠశాల పరిసరాల్లో భద్రతను కాపాడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని షీ టీమ్ పోలీసులు బాలరాజు, చేనప్ప, కవిత, జ్యోతి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మక్తల్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ,మరియు పరిసర గ్రామ ప్రజలకు నమస్కారములు. డిసెంబర్ 9 వ తేదీ మంగళవారం,నాడు ఉదయము 9 గంటలకు మక్తల్ లైన్ సేవా భవన్ నందు అధ్యక్షులు లైన్ సత్య ఆంజనేయులు అధ్యక్షతన లైన్ అనుగొండ శ్రీనివాసులు డిస్టిక్ విజన్ చైర్మన్ ఆధ్వర్యంలో, ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేయబడినది. ఇట్టి శిబిరంలో అర్హులైన వారికి రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన ఏనుగొండ మహబూబ్ నగర్ కు తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేయబడును. ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలి, వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, మరియు ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావలసిందిగా తెలియజేయుచున్నాము. చూపు లేని వారికి మీ ద్వారా వారికి చూపు అందించే విధంగా, ఈ సేవ కార్యక్రమాన్ని వివిధ గ్రూపుల ద్వారా వాట్సాప్ చేసి తెలుపగలరని మనవి. లైన్ సత్యాంజనేయులు, అధ్యక్షులు:9440744334. లైన్ అనుగొండ శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్, 9440297998. లైన్ కె. అంజన్ ప్రసాద్ కార్యదర్శి :9985170117. లైన్ ఆడం సత్యనారాయణ కోశాధికారి: 9440752926.

# నేటి తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8

సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు

ఒక్క అమెరికా నుంచే సదస్సుకు 46 మంది ప్రతినిధులు

ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ సర్కార్

పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సదస్సు

మధ్నాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్

సుమారు రెండు వేల మంది అతిథులకు ఆహ్వానాలు

మధ్యాహ్నం 2:30 గంటలకు సీఎం రేవంత్ ప్రసంగం

సదస్సులో నోబెల్ గ్రహీతలు బెనర్జీ, కైలాష్ ప్రసంగాలు

గ్లోబల్ సమ్మిట్‌లో మొత్తం 27 అంశాలపై సెషన్లు

హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా సమ్మిట్‌లో ప్రచారం

సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా కీరవాణి సంగీత కచేరి

కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీతో పాటు..




ఒగ్గు డోలు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శన

అతిథులకు హైదరాబాదీ బిర్యానీ, తెలంగాణ వంటకాలు


తెలంగాణ సంస్కృతి తెలిపేలా ప్రత్యేక గిఫ్ట్‌లు

# సేవా దృక్పథంతో రగ్గులు పంపిణీ చేసిన కొప్పుల శ్రీనివాసరెడ్డి,హైమావతి కుటుంబ సభ్యులు.

## శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం అభినందనీయం

నివాస్ న్యూస్ చుంచుపల్లి

ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్, జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ నాయకత్వంలో, కీర్తిశేషులు కొప్పుల పోలిరెడ్డి, సామ్రాజ్యం దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కొప్పుల శ్రీనివాసరెడ్డి, హైమావతి దంపతుల సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వారు స్వయంగా పాల్గొని చలికి వణుకుతున్న నిరాశ్రయులకు, దారిపక్కనే నిద్రిస్తున్న అభాగ్య జీవులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతి రత్నాకర్ మాట్లాడుతూ, ఐక్య తల్లిదండ్రుల సంఘు కార్యక్రమాలలో శ్రీనివాస్ రెడ్డి ఎంతో ఔదార్యంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆయనలాగే ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని అన్నారు. ప్రజలు సంఘంతో కలిసి సేవా కార్యక్రమాలలో



భాగస్వాములు కావాలని, తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లతా రవిచంద్ర, కోటేశ్వరరావు, కొప్పుల శ్రీ భవ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రోజు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేమిల్ల రమేష్, జిల్లా కమిటీ సభ్యురాలు అంజమ్మ, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నీరుకొండ మాలతి, జిల్లా ఉపాధ్యక్షులు బీర రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సంగారెడ్డిజిల్లా స్విమ్మర్స్.



సంగారెడ్డి, డిసెంబర్ 08,నివాస్ న్యూస్..తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ ఉమేష్ ఆదేశాల మేరకు అదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్తాయి స్విమ్మింగ్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు సంబందిత అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఎంపికైనవారు డిసెంబర్ 8,9 తేదీలలో అదిలాబాద్‌లో జరిగే 10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని సంగారెడ్డిజిల్లా స్విమ్మింగ్ఇంచార్జ్,స్విమ్మింగ్ కోచ్, పిడి శేషు కుమార్ తెలిపారు.

జీవితంలో...

ఎదురు దెబ్బలు తగలడం మన మంచికే

కాలికి తగిలే దెబ్బ

ఎలా నడవాలో నేర్పిస్తుంది.

కడుపు మీద తగిలిన దెబ్బ

ఎలా కష్టపడాలో నేర్పిస్తుంది.

మనసుకు తగిలేదెబ్బ

ఎలా ఉండాలో నేర్పిస్తుంది.

బ్రతుకు మీద తగిలే దెబ్బ

ఎవరిని నమ్మాలో నేర్పిస్తే...


జీవితం మీద తగిలిన దెబ్బ

ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తుంది.!



**Dr.PRAKASH JADAV**

(M.D.) NIVAS NEWS & S.V.S.SOLARS




# కురవిలో గంజాయి పట్టివేత, ఇద్దరి వ్యక్తుల అరెస్ట్.

## కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ ఎస్ ఐ జయకుమార్



కురవి డిసెంబర్ 08(నివాస్ న్యూస్) రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్. ఆదేశాలు మేరకు గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా సోమవారం రోజున మధ్యాహ్నం కురవి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గండ్రాతి సతీష్, ఎస్ఐ జయకుమార్, సిబ్బంది తో కురవి -ఖమ్మం రోడ్ నందు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ఒక ద్విచక్ర వాహనం నల్ల పెయింట్ వేసి నెంబర్ ప్లేట్ లేకుండా వస్తుండటం తో అట్టి వాహనం పై వున్న ఇద్దరు వ్యక్తులు తప్పించుకొనే ప్రయత్నం చేయగా పట్టుకొని వారి దగ్గర వున్న బ్యాగ్ ని తనిఖీ చేయగా నిషేధిత గంజాయి కనిపించి తూకం వేయగా మూడు కేజీలు ఉండటం జరిగింది. నిందుతుల పేర్లు తెలుసుకోనగ 1) పటేల్ పవన్ కృష్ణ( తండ్రి) దేవేందర్, 23 సంవత్సరాలు, కరీంనగర్, 2) రెండవ వ్యక్తి ఓర్సు చందు(తండ్రి) అంజయ్య, వయస్సు 20 సంవత్సరాలు, మల్యాల గ్రామం వీరిద్దరూ బైక్ పై విశాఖపట్నం అరకు వెళ్లి, అక్కడ తక్కువ లో గంజాయి మూడు కేజీలు కొని, చిన్న చిన్న పాకెట్స్ చేసి మహబూబాబాద్ లో అమ్ముటకు తెస్తుండగా పోలీస్ వారికి పట్టుబడ్డారు. గంజాయి పట్టుకున్న కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్,ఎస్ఐజయకుమార్,సిబ్బందిని జిల్లా ఎస్పీ, మహబూబాబాద్ డి ఎస్పీ తిరుపతిరావు , రురల్ సీఐ సర్వయ్య, అభినందించారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ

## తప్పుడు ప్రచారంతో బిఆర్ ఎస్ గోబ్బెల్స్ రాష్ట్ర సమితిగా మారింది మంత్రి సీతక్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన “ఇది గ్లోబల్ సమ్మిట్ కాదు గోబ్బెల్స్ సమ్మిట్” అనే వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా కొనసాగుతుండటం హరీష్ రావుకు అసహనంగా మారిందని ఆమె అన్నారు. తెలంగాణకు లక్షల కోట్ల పెట్టుబడులు ప్రవహిస్తుంటే టిఆర్ఎస్ నేతల గుండెల్లో మంట పుడుతోందని, రాష్ట్రం అభివృద్ధి చెందకూడదన్న కోరికతోనే బీఆర్ఎస్ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకొని మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ అహంకారమే హరీష్ రావు మాటల్లో ప్రతిఫలిస్తోందని, విజన్ ఉన్న నేతలను ఎప్పుడూ చులకన చేసి మాట్లాడడం ఆయన నైజమని సీతక్క పేర్కొన్నారు. ఖరీదైన భూములను పప్పుబెల్లాల ధరలకు అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్ పెద్దలదేనని, నైతికంగా మాట్లాడే అర్హత వారికే లేదని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ గ్లోబల్ సమ్మిట్ యొక్క అసలు ఉద్దేశ్యం గ్రామీణ నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు కల్పించడమేనని మంత్రి స్పష్టం చేశారు. దేశ – విదేశీ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని, వేలకొద్దీ ఉద్యోగాల ఒప్పందాలు కుదురుతున్నాయని తెలిపారు. నిరుద్యోగులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి చివరకు వదిలేసింది కేసీఆర్ కుటుంబమేనని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా విశాలమైన అవకాశాలు కల్పిస్తోందని ఆమె అన్నారు. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను ప్రతి రంగంలో తీర్చిదిద్దామనే సాక్ష్యం ఈ సమ్మిట్ విజయమేనని మంత్రి వెల్లడించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ గోబ్బెల్స్ పాఠశాలను అనుసరిస్తోందని, కానీ తెలంగాణ ప్రజలకి వారి



నైజం తెలుసునని సీతక్క పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ విజయమే వారి అవాస్తవాలను చెదరగొడుతుందని అన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా ఎం.డి. లాల్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్. వెంకటరమణ ఎన్నిక

## పి ఆర్ సి నీ ప్రకటించాలి.ఐదు పెండింగ్ డిఏ లనువెంటనే విడుదల చేయాలి

నివాస్ న్యూస్ కొత్తగూడెం

అన్ని ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘంగా గుర్తింపు పొందిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ భవనంలో జిల్లా మండలి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు మాధవరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖారామత్ అలీ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి, నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన జిల్లా కార్యవర్గ వివరాలు ఈ విధంగా ఉన్నాయి....

జిల్లా అధ్యక్షులుగా ఎం.డి. లాల్ మహమ్మద్ (పాల్వంచ మండలం)జిల్లా ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్.వెంకట రమణ (పాల్వంచ మండలం)

జిల్లా గౌరవ అధ్యక్షులుగా సుబ్బారావు (కొత్తగూడెం మండలం)జిల్లా గౌరవ సలహాదారులుగా సుధాకర్ (పాల్వంచ మండలం)జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా బి. చందర్ (లక్ష్మీదేవిపల్లి మండలం) జిల్లా సహ అధ్యక్షులుగా హరిసింగ్ (భూర్గంపాడు మండలం)జిల్లా ఆర్థిక కార్యదర్శిగా జి.శంకర్ (జూలూరుపాడు మండలం) జిల్లా ఉపాధ్యక్షుని గా మోహన్ (లక్ష్మీ దేవిపల్లి మండలం)జిల్లా కార్యదర్శులు గా వశ్య, వెంకట్ ఎన్నికయ్యారు. జిల్లా మండలి చేసిన తీర్మానాలు :పి ఆర్ సి నీ ప్రకటించాలి.ఐదు పెండింగ్ డిఏ లనువెంటనే విడుదల చేయాలి.భవిష్య నిధి, జీవిత బీమా మొత్తాలను ఆలస్యం లేకుండా చెల్లించాలి. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల అందరికీ గ్రాట్యుటీ నీ వెంటనే అందజేయాలి.317 ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి. 398 రూపాయల




వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులందరికీ భావ్య పెంపుదల ఇవ్వాలి. బోధన,బోధనేతర పనుల భారం పెరిగిన దృష్ట్యా ఉపాధ్యాయులపై ప్రతికూల చర్యలు తీసుకోకూడదు. ఇచ్చిన హామీ మేరకు వంతు పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయ ఖాళీలను సీనియారిటీ ప్రకారం వెంటనే పదోన్నతులు ఇవ్వాలి. భద్రాద్రి జిల్లాలో పదో తరగతి ఉత్తర పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శాసన మండలి ఎన్నికల ఓటు హక్కు కల్పించాలి.కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ పారితోషికాన్ని వెంటనే చెల్లించాలి.

# గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఘన నివాళులు

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలి: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్

నివాస్ న్యూస్ భద్రాచలం

భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అంబేద్కర్ అని,ఆయన సేవలను అన్ని వర్గాల ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని తెలిపారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.అత్యంత




క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఇంజనీరింగ్ శాఖ ప్రతి ఉద్యోగి గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయాధికారి వెంకటస్వామి,భవాని, ముత్తయ్య,బుచ్చిబాబు, శ్రీనివాస్,రాజేష్, క్రాంతి, ప్రవీణ్,వెంకన్న తదితర ఉద్యోగులు పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు బండి సంజయ్ రియాక్షన్

## అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి “డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ”గా నామకరణం

## హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలన్న బండి సంజయ్ ట్రెండింగ్ లో ఉన్న వారి పేర్లు పెడుతున్నారని విమర్శ

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. ఈ రోజు జరగనున్న “తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్”కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి “డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ”గా నామకరణం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలను గౌరవించేందుకు ప్రభుత్వం మరికొన్ని పేర్లను కూడా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన మార్గానికి ‘గూగుల్ స్ట్రీట్’ అని, మరికొన్నింటికి ‘మైక్రోసాఫ్ట్ రోడ్’, ‘విప్రో జంక్షన్’ అని పేర్లు పెట్టే యోచనలో ఉంది. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించగా, అక్కడి ఇంటర్‌ఛేంజ్‌కు ‘టాటా ఇంటర్‌ఛేంజ్’ అని నామకరణం చేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి



అభిప్రాయపడ్డారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పేర్లు మార్చాలనే ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, ముందుగా హైదరాబాద్ పేరును ‘భాగ్యనగర్’గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. “ట్రెండింగ్‌లో ఉన్నవారి పేర్లను రేవంత్ రెడ్డి పెడుతున్నారు” అని ఎక్స్ వేదికగా విమర్శించారు. నిజమైన ప్రజా సమస్యలపై మహాధర్నాతో పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ పేర్ల మార్పు ప్రతిపాదన ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణను దేశంలో ఒక సమున్నతమైన స్థానంలో నిలపాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుడుగు వేసిన మా ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

అభిలషించారు. దీక్షా సంకల్పంతో నిర్ధేశించుకున్న లక్ష్య సాధనలో అందరి మద్ధతు, సహాయ సహకారాలను కావాలని పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, మేధావులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ (మీర్‌ఖాన్‌పేట్) లో అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 2025) తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాల్ ఇతర ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దేశ, విదేశాల నుంచి అతిరథ మహారథులు హాజరైన ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను సవివరంగా ఆవిష్కరించారు.దేశానికి స్వాతంత్రం సిద్ధించి వందేళ్ల పూర్తి చేసుకుని ఉత్సవాలు చేసుకునే 2047 నాటికి యువ రాష్ట్రమైన తెలంగాణ ఏం సాధించగలదని నిపుణులతో ఆలోచన చేసినప్పుడు తెలంగాణ రైజింగ్ 2047 (Telangana Rising 2047) ఆలోచనలకు బీజం పడింది. భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్ణయించుకుని సాధించాలని సంకల్పించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో దేవుళ్ల ఆశీర్వాదం తీసుకోవడం, ప్రజల మద్ధతు, సహకారం కోరడం మా సంప్రదాయం. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించుకున్న విజన్ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాన్ని సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. అన్న మూడు ప్రాంతాలుగా విభజన చేశాం. ఈ మూడు ప్రాంతాల్లో స్పష్టమైన విధానాలతో దేశంలోనే తెలంగాణను మొట్ట స్థానంలో నిలపాలన్న లక్ష్యాలను నిర్దేశించాం. వాటినే క్యూర్, ప్యూర్, రేర్ అన్న మూడు ప్రత్యేక మండళ్లుగా విభజన చేశాం.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE)

పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (PURE)

గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ (RARE)

ఈ లక్ష్యాల రూపకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరాం. వారి అంచనాలు, ఆలోచనలు, కలలను మాతో పంచుకున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణులతో సంప్రదింపులు జరిపి వారి సహాయ, సహకారాలను తీసుకున్నాం. తెలంగాణ రైజింగ్ దార్శనికతను రూపొందించడంలో సహాయ పడినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ రకంగా నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా బృహత్తరమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు ఇందులో పాలుపంచుకోవడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నాం.

వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ నిపుణులు హాజరైన ఈ రెండు రోజుల సమ్మిట్‌లో మీరందించే సలహాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది.

1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మన నాయకులు దేశాన్ని ముందుకు నడిపించడానికి దూరదృష్టితో ఆలోచనలు చేశారు. ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడానికి చర్చోపచర్చల అనంతరం ప్రజాస్వామిక, సార్వభౌమ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించారు.

దేశ భవిష్యత్తుగా ఒక రోడ్ మ్యాప్ వేయాలని భావించిన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లతో పాటు రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతోమంది నుంచి మేము ప్రేరణ పొందాం.

తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014 లో శ్రీమతి సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో



తెలంగాణ కలను సాధించుకున్నాం. దేశంలో ఒక కొత్త యువ రాష్ట్రంగా అవతరించింది.


అలాంటి తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. దేశంలో తెలంగాణ యువ రాష్ట్రం. ఈ రాష్ట్రం ఎంతో పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ఎన్నో అవకాశాలున్నాయి.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా నిర్ధేశించుకున్నాం.

దేశ జనాభాలో తెలంగాణ దాదాపు 2.9% కలిగి ఉంది. జాతీయ జీడీపీలో దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి, దేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ అందించే విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం.

ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావించదలచుకున్నాను. చైనాలోని గ్వాంగ్ – డాంగ్ ప్రావిన్స్ గురించి ఉదహరిస్తా. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ఇతర ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు సాధించడమే కాకుండా వృద్ధిని సాధించారు.

తెలంగాణలో మేము కూడా ఆ నమూనాను అందిపుచ్చుకోవాలని నిర్ణయించాం. మేం చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందాం. మేమిప్పుడు ఆ దేశాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకోసం తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించాలని, పెట్టుబడులు పెట్టాలని, మాకు మద్దతు ఇవ్వడానికి వారిని ఆహ్వానించాం.తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలు కొంత కష్టంగా అనిపించవచ్చు. కానీ వాటిని సాధించగలమన్న విశ్వాసం మాకుంది. ఈ విషయంలో మా బృందానికి చెబుతున్నదేమంటే.. కష్టంగా ఉంటే దాన్ని వెంటనే చేసి చూపిద్దాం. మీరది అసాధ్యమని భావిస్తే మరికొంత గడువిస్తాను.నిన్నటికంటే ఈరోజు నాలో మరింత నమ్మకం పెరిగింది. నిన్నటి రోజున అదొక కల, ఒక ప్రణాళిక. ఇప్పుడు మీరంతా మాకు మద్దతుగా నిలిచారు. దృఢసంకల్పంతో సాగిస్తున్న మా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరి మద్దతు, సహకారంతో లక్ష్యాలను సాధించగలం.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణ రైజింగ్‌కు తిరుగులేదు. ఒక మంచి సంకల్పంతో వేసిన ఈ ముందడుగులో మా లక్ష్యాలను సాధించడానికి మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా..” అని ముఖ్యమంత్రి గారు అన్నారు.




## ఫ్యూచర్ సిటీకి అన్నపూర్ణ స్టూడియో తరలింపు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 08**

ఫ్యూచర్‌లి సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట ఆయన ఫ్యూచర్ సిటీకి వచ్చారు. అక్కడ ముఖ్యమంత్రితో కలిసి స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాంమని ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందిని.. ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ నేను చదివాను, చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ ఒక ఫిలిం హబ్ ని కూడా తయారు చేయాలని చర్చలు జరుగుతున్నాయని..అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామన్నారు. అయితే కొత్తగా ఫ్యూచర్ సిటీలో అన్నపూర్ణ స్టూడియోను నిర్మిస్తారా లేకపోతే.. పూర్తిగా బంజారాహిల్స్ నుంచి తరలిస్తారా అన్నది క్లారిటీ లేదు. అన్నపూర్ణ స్టూడియోను నిర్మించినప్పుడు అవి కొండలు, గుట్టలు, అతి కష్టం మీద నిర్మాణాలను పూర్తి చేశారు. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియో అత్యంత బిజీ ఏరియాల్లో ఒకటి. ఆ ల్యాండ్ వేల కోట్ల ఖరీదు చేస్తుంది. హిల్ట్ పాలసీలో భాగంగా అన్నపూర్ణ స్టూడియోను ఫ్యూచరీ సిటీకి తరలించేలా ఏమైనా ఒప్పందం చేసుకుంటున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

హిల్ట్ పాలసీ ప్రకారం.. ప్రభుత్వం .. ఓ పర్పస్ కోసం కేటాయించిన భూములు అంటే.. ఫ్యాక్టరీ లేదా సినీ స్టూడియో వంటి వాటికి కేటాయించిన భూములు వాటికే వినియోగించాలి. ఇతర వాటికి అనుమతి లేదు. అన్నపూర్ణ స్టూడియో.. స్టూడియో నిర్వహణకు మాత్రమే ఆ స్థలంలో వినియోగించాలి. మల్టీ యూజ్ గా ప్రభుత్వం మారిస్తే.. శివారు ప్రాంతానికి స్టూడియో తరలించి.. అక్కడ రియల్ ఎస్టేట్, హెూటల్స్ వంటివి చేసుకోవచ్చు. నాగార్జునలో మంచి వ్యాపారి ఉన్నారు. ఆయన ఏ నిర్ణయం అయినా తీసుకోవచ్చు.

## సినిమా టికెట్ రేట్లు పెంచితే అందులో 20% సినీ కార్మికులకు ఇవ్వాలని చట్టం తెస్తా అని రేవంత్ రెడ్డి అన్నాడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

మరి పారిశ్రామిక వాడల భూములను అమ్మితే అందులో కూడా 20% డబ్బులు పారిశ్రామిక కార్మికులకు ఇవ్వాలనే చట్టం కూడా తీసుకురా!! పారిశ్రామిక కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. కార్మికులు ఢిల్లీకి వెళ్లి కోట్లాడడానికి వారి ఖర్చులకు నేను రూ.10 లక్షలు విరాళంగా ఇస్తాను”లి – ప్రభుత్వ భూముల అమ్మకాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

## ప్రైవేట్‌అంటే మోజు పడ్డవాళ్ళకి ఓ పారం..

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8 ఎయిర్ ఇండియా అమ్మేస్తుంటే అబ్బో ఇంకేముంది సర్వీస్ మెరుగుపడుతుంది.. మరోటి దక్కుతుంది అని తెగ ఇదయ్యారు. ఇప్పుడు చూడండి. సంక్షోభాలను ప్రైవేట్ వాడు ఎలా లాభాల కోసం వాడుకుంటాడు అన్నది కళ్ళకి కట్టినట్టు కనిపిస్తోంది. దిల్లీ నుంచి అమెరికా టికెట్ కన్నా విజయవాడ రావడానికి టికెట్ కాస్ట్ ఎక్కువ. Indigo ఇక్కట్లు వాడుకుని Airlines వాళ్ళు ఎలా దండుకుంటున్నారో చూడండి. ప్రభుత్వ సంస్థలు ఉంటే చాన్స్ దొరికినప్పుడే దోచేద్దాం అనే ధోరణి ఉండదు. ప్రైవేట్ వాడు కంట్రోల్ లో ఉంటాడు. ఈ మాదిరిగా జనాలను బరితెగించి దోచుకోవడం కుదరదు.బ్యాంక్ లో ఎవడో సరిగా మాట్లాడకపోతే ప్రైవేట్ చేసేయాలని.. పోస్ట్ ఆఫీస్ లో పని త్వరగా కాలేదని ప్రైవేట్ చేసేయాలనే బ్యాచ్ వీళ్ళంతా. ఆ సెక్షన్ ఇప్పుడు గగ్గోలు పెడుతోంది. టైం చూసి కొల్లగొడుతుంటే సర్కారు కళ్ళప్పగించి చూస్తోంది. పీఠం మీద ఉన్నోళ్ల వాటా





లోటు ఉండదు కాబట్టి. కనుక ఇప్పటికైనా కళ్ళు తెరవండి. ప్రైవేట్ పెత్తనం అంటే మొత్తం గుంజుకోవడమే.

## మున్సిపల్ కార్మికుల జీతాల బకాయిల చెల్లింపునకు చర్యలు

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల జీతాల బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఆ శాఖ మంత్రి పి నారాయణ హామీ ఇచ్చారు. అమరావతిలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో మంత్రిని, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కలిసి ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గత 3 నుంచి 4 నెలలుగా మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గూడూరు, బేతంచర్ల, నాయుడు పేట మున్సిపాల్టీల్లో 4 నెలలుగా, ధర్మవరంలో 3 నెలలుగా జీతాల బకాయిలు ఉన్నట్లు తెలిపారు.

# మరో 12 మంది మావోయిస్టులు లొంగుబాటు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8 చత్తీస్ ఘడ్ లోని రాజ్ నంద్ గావ్ జిల్లాలో గల ఖైరాఘాడ్ ప్రాంతంలో పలువురు మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఎంఎంసి (మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్) జోన్లో చురుకుగా పనిచేసిన మావోయిస్టు కమాండర్ రామ్ ధేర్ మజ్జి, తన12 మంది సహచరులతో సహా పోలీసుల సమక్షంలో ఈరోజు లొంగిపోయారు. ఈ లొంగుబాటుతో ఎంఎంసి జోన్ ఇప్పుడు దాదాపు నక్సలైట్ రహితంగా మారిందని భద్రత సంస్థలు పేర్కొంటున్నాయి. కాగా లొంగిపోయిన మావోయిస్టులు ఏకే-47, ఇన్సాస్ రైఫిళ్లు సహా అత్యాధునిక ఆయుధాలను అప్పగించినట్లు వివరించారు. లొంగిపోయిన వారిలో నలుగురు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని మండలా జిల్లాతోపాటు సరిహద్దు ప్రాంతాలైన మహారాష్ట్రలోని గోండియా జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని కవర్ధా జిల్లాలో వీరంతా మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు వివరించారు. కాగా వీరి లొంగుబాటుతో డిండోరీ, మండలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి పూర్తిగా బయట పడినట్లు సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు.

# అమరావతి : ఏపీ జీఎస్డీపీపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.. చేయలేమని మేం పారిపోవటం లేదు.. రాష్ట్రాన్ని పరుగులు పెట్టించేలా చూస్తున్నాం.

ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తాం.. కూటమిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే భారీస్థాయిలో ప్రజలు మద్దతు పలికారు.

ప్రజలు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశారు

ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు.. మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదు.

కూటమి అధికారంలోకి వచ్చాకే వాటిని ముందుకు తీసుకువెళ్లగలిగాం.. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టాం.

సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లాం, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లాం

డీఫంక్ట్ అయిన వివిధ కేంద్ర పథకాలను మళ్లీ పునరుద్ధరించాం.. గత ప్రభుత్వం పీపీఎలు రద్దు చేయడం వల్ల ఎలాంటి విద్యుత్ వాడుకోకుండా రూ.9 వేల కోట్లు




చెల్లించాల్సి వచ్చింది.

కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనాన్ని నష్టం చేశారు.. ఈ వ్యవస్థలన్నీ గాడిలో పెట్టి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్తున్నాం.

సమర్ధవంతమైన సాగునీటి వ్యవస్థను కూడా చేపట్టాం.. 950 టీఎంసీల నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉంది : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

నాడు తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన కుంజా నారాయణ తల్లి కుంజా సారక్క ఇటీవలే అనారోగ్యంతో చనిపోయా వారి కుటుంబాన్ని పరామర్శించి దైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ : జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

ఏడాది పొడవునా వేడుకలు జరుపుకుంటున్నాం.

వందేమాతరం.. స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గొంతుక.

ఈ చర్చలో పాల్గొనటం నాకు గర్వకారణం : ప్రధాని నరేంద్ర మోదీ

ఢిల్లీ : 'వందేమాతరం' అనేది ఒక మంత్రం.

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం.

ఇవాల్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయి.

స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతరం శక్తి, ప్రేరణనిచ్చింది : ప్రధాని మోదీ

ఢిల్లీ : వందేమాతరం నినాదం.. బ్రిటిషర్లకు సింహస్వప్నంగా మారింది.

1857 తర్వాత స్వాతంత్ర్య సమరయోధులపై ఒత్తిడి పెంచిన వెనక్కి తగ్గకుండా వందేమాతరం రచించారు.

భారత్ నలువైపులా వందేమాతర నినాదం మారుమోగింది.

మాతృభూమి దాస్య శృంఖలాలు తెంచేందుకు వందేమాతరం కీలకంగా మారింది.

వందేమాతరం.. స్వాతంత్ర్య భారత్‌కు విజన్‌గా మారింది : ప్రధాని నరేంద్ర మోదీ




# ఢిల్లీ : లోక్‌సభలో వందేమాతరంపై చర్చను ప్రారంభించిన ప్రధాని మోదీ.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

వందేమాతరంపై లోక్‌సభలో 10 గంటల పాటు చర్చ. జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక చర్చ. కాంగ్రెస్ వందేమాతరంలోని కొన్ని లైన్లు తొలగించిందని గతంలో పలుమార్లు ఆరోపించిన ప్రధాని మోదీ.లోక్‌సభలో మొదటి వక్తగా మాట్లాడుతున్న ప్రధాని మోదీ, రెండవ వక్తగా మాట్లాడనున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్.వందేమాతరంపై రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభించనున్న హెూంమంత్రి అమిత్‌షా.

# ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## రాజ్యసభలో ఇండిగో సంక్షోభంపై రగడ
## సిబ్బంది రోస్టరింగ్, ప్రణాళికలో వైఫల్యమే సమస్యకు మూలమన్న రామ్మోహన్
## టికెట్ ధరలు పెంచకుండా పరిమితులు విధించినట్లు వెల్లడి

**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

దేశవ్యాప్తంగాలి లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. "ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు. ఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు. అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ



వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

# అమరావతి తిరుపతి సంస్కృత యూనివర్సిటీలో లైంగిక దాడి కేసుపై స్పందించిన హెూంమంత్రి అనిత.




**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

తిరుపతి ఎస్పీ, పోలీస్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి, వివరాలు ఆరా తీసిన హెూంమంత్రి. పోలీసులు వెంటనే ఫిర్యాదు తీసుకున్నారు.తిరుపతి ఎస్పీపర్సనల్ గాపర్యవేక్షిస్తున్నారు.పూర్తిస్థాయి విచారణ కోసంఒడిశాకు కూడా పోలీసుల బృందం వెళ్ళారు.విద్యార్థినికి న్యాయంచేస్తాం.ఎవ్వరినీ ఉపేక్షించేది లేదు.మహిళల రక్షణే మా లక్ష్యం హెూంమంత్రి వంగలపూడి అనిత

# పంగులూరులో బెల్ట్‌షాపులపై భగ్గుమన్న మహిళలు

పంగులూరు (బాపట్ల జిల్లా) : బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు సోమవారం రాత్రి ఉద్యమించారు. ర్యాలీగా వెళ్లి బాపట్ల జిల్లా పంగులూరు మండలం కోటపాడు గ్రామంలోని బెల్ట్ షాపులపై దాడి చేశారు. అక్రమంగా దాచిన మద్యం సీసాలను బయటకు తీసుకొచ్చి వీధిలో తగలబెట్టారు. ఇకనుంచి మద్యం అమ్మితే ఊరుకునేది లేదని నిర్వాహకులను హెచ్చరిక చేశారు. మద్యం వల్ల మా కుటుంబాలు నాశనమవుతున్నాయని, కుటుంబాల్లో కలహాలు చెలరేగి భార్యాభర్తలు విడిపోతున్నారని, పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమ తడాఖా చూపిస్తామని మహిళలు హెచ్చరించారు. వీరికి గ్రామస్తులంతా వీధిలోకి వచ్చి మద్దతు తెలిపారు.

# ప్రయాణికులకు రూ.610 కోట్లు రీఫండ్ చెల్లించిన ఇండిగో సంస్థ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

ఇండిగో సంక్షోభంతో తీవ్ర అవస్థలు పడిన ప్రయాణికులు దీంతో ఆదివారం సాయంత్రంలోపు ప్రయాణికులకు టికెట్ డబ్బులు రీఫండ్, రెండు రోజుల్లో 3000 లగేజీలు డెలివరీ చేయాలని శనివారం ఆదేశించిన కేంద్రం ప్రయాణికుల టికెట్లు రీషెడ్యూల్ చేయడానికి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయొద్దని ఇండిగో యాజమాన్యానికి తెలిపిన కేంద్రం దీంతో రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసిన ఇండిగో సంక్షోభం నుండి బయటపడడంతో పాటు సర్వీసుల పునరుద్ధరణకు క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ఇండిగో

# ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద దళిత విద్యార్థినికి చేయూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 8**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన పెర్క శ్రీజ తన కూతురుకు ఎంబీబీఎస్ సీటు వచ్చినా.. తనకు చదివించే ఆర్థిక స్తోమత లేదని అర్జీ పెట్టుకున్న విద్యార్థిని తండ్రి శ్రీనివాస్ ఎంబీబీఎస్ డాక్టర్ మొదటి సంవత్సరం రూ. 60 వేల ఆర్థిక సాయం అందించడం జరిగింది ఎంబీబీఎస్ పూర్తి అయ్యే వరకు ప్రతి ఏటా కళాశాల ఫీజు చెల్లిస్తానని భరోసానిచ్చాను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల ఏర్పాటుతోపాటు వైద్య విద్య సీట్లు పెంచిన ఫలితమే ఇదివైట్ కోట్ విప్లవం సృష్టించి బడుగు, బలహీన వర్గాలను వైద్య విద్య దిశగా బాటలు వేసిన కేసీఆర్ గారు